ఖుర్ఆన్, మన ప్రవక్త, వారి అనుచరులు మరియు మన మహాత్ముల
విజ్ఞాన వాహకం

మాస పత్రిక

పైగామ్ ఎ హిదాయత్

(దైవ సందేశం)

VOLUME 1 ISSUE 1 JANUARY 2013

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

పర్యవేక్షకులు

మౌలానా **ముహమ్మద్ అబ్దుల్ ఖవీ** సాహబ్

నాజిమ్, ఇదారా అషరఫుల్ ఉలూమ్

చందా వివరాలు

సంచిక వెల - రూ 20/- సంవత్సర చందా - రూ 200/-

నేను, ముహమ్మద్ అబ్దుల్ ఖవీ, ప్రింట్ లైన్ ప్రింటర్స్ నుండి ఈ పత్రికను ముద్రించి ఇదారా అషరఫుల్ ఉలూమ్ ట్రస్ట్, హైదరాబాదు తరుపున ప్రవేశ పెడుతున్నాను.
Published at:17-1-391/M/13, Khaja Bagh Colony, Saidabad, Hyderabad - 59. Phone: 040-24070681 Fax: 040-24071131

www.idara.info E-mail: siraatm@yahoo.com

విషయ సూచిక

1.	ముందు మాట	-	ముహమ్మద్ అబుల్ ఖవీ	3
2.	అల్లాహ్ యొక్క ప్రవచనాలు	-	ముఫీ షఫీ సాహబ్ రెహ్	6
3.	ఖురాన్‌లో వివరించబడ వాస్తవిక సంఘటనలు	-	సంపాదకులు	10
4.	హదీసు ఆణిముత్యాలు	-	ముహమ్మద్ మంజూర్ నోమానీ రెహ్	12
5.	మన ప్రవక సలల్లాహుఅలైహి వసల్లమ్	-	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	16
6.	ప్రవక్త సల్లల్లాహు అలైహి వసలమ్ మనకందించిన వైద్య జ్ఞానం			19
7.	మన ప్రవక గారి జీవిత చరిత్ర	-	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	20
7.	నక్షత్రాలు	-	ముహమ్మద్ యూసుఫ్ కాందలీ రెహ్	25

ఉత్తర ప్రత్యుత్తరాల కొరకు చిరునామా

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్, 17-1-391/2k/11, ఖాజా బాగ్ కాలనీ,

సయీదాబాదు. హైదరాబాదు - 500059. ఫోను నం. 8523047313

ముందు మాట

తెలుగు ఆంధ్రుల మాతృ భాష. సహజంగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఉండే వారి యొక్క రాత, చదువు మరియు సంభాషణ తెలుగలోనే ఉంటాయి. ప్రత్యేకంగా, సీమాంధ్రలో ఉండే ముస్లింలు కూడా తెలుగునే తమ వాడుక భాషగా చేసుకుని దానికే అలవాటు పడ్డారు. తెలంగాణాలో కొంత కాలం వరకు నవాబుల అధికారం ఉండడం వలన ఉర్దూ వాడుక వ్యాపించింది. అంతే కాక పల్లెటూళ్ళలో ఉండే ముస్లిములు తెలుగు మీడియం స్కూళ్ళలో చదువుకోవడం వలన కొంత వరకు ఉర్దూలో మాట్లాడగలరు కానీ ఉర్దూ చదవడం మరియు రాయడం రాదు. ఇదంతా ఒక ఎత్తయితే, భారతదేశంలో ఇస్లాం యొక్క జ్ఞానం అంతా ఉర్దూలోనే ఉంది. ఉర్దూ రాని ఆంధ్రులు. ఉర్దూ పుస్తకాల ద్వారా లభం పొందలేక పోతున్నారు.

ఏ విధంగా అయితే ఇద్దరి మధ్య మంచి అవగాహన ఏర్పడాలంటే భాష అవసరమో అలాగే అల్లాహ్ వైపు ఆహ్వానించడానికి మరియు సిరాతె ముస్తఖీమ్ తెలుసుకోవడానికి మరియు దాని ప్రకారంగా అమలు చేయడానికి కూడా ఉర్దూ భాష యందు ప్రావీణ్యము అంతే అవసరము. అల్లాహ్ తఆలా స్వయంగా తన ఖుర్‌ఆన్‌లో ఇలా సెలవిచ్చారు. 'మేము ప్రజలకు సిరాతె ముస్తఖీమ్‌ను వివరించడానికి. వారి వారి భాషలలోనే పంపించాము.

అలాగే మన ఆఖరి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా సెలవిచ్చారు. 'అల్లాహ్, ప్రతీ ప్రవక్తను తమ తమ తెగ వారి భాష యొక్క ప్రావీణ్యతను ఇచ్చి పంపించారు.'

ఖుర్‌ఆన్ మరియు హదీసు యొక్క ప్రావీణ్యత కలవారు (ముఫస్సిరీన్ మరియు ముహద్దిసీన్) పైన పేర్కొన్న ఖుర్‌ఆన్ లోని వాఖ్యాన్ని మరియు హదీసు యొక్క భావాన్ని ఇలా వివరించారు. 'మనందరి ప్రభువైన అల్లాహ్, తన యొక్క దాసుల పట్ల ఎంతో కరుణ చూపాడు. ఎలాగంటే, తను నచ్చిన ధర్మాన్ని తెలియజేయడానికి, అల్లాహ్ ఏ ప్రత్యేకమైన భాషను ఎంచుకోలేదు. అలా కనుక చేసి ఉంటే, ప్రతీ మానవుడు అల్లాహ్ యొక్క ధర్మాన్ని తెలుసుకుని ఆచరించడానికి ఒక ప్రత్యేకమైన భాషను నేర్చుకోవలిసి వచ్చేది. కానీ అల్లాహ్ తన భక్తుల యందు కరుణతో తన దాసుల వద్దకు ప్రవక్తలను తమ తమ ప్రాంతీయ భాషలతోనే పంపాడు. అందువలె. అరబీ పరలోకంలో వాడే

భాష అయిననూ. ప్రవకలను మరియు దేవ గ్రంథాలను తమ ప్రాంతీయ బాషలోనే పంపారు.

ఒక మాటగా చెప్పాలంటే, దైవ ధర్మాని బోదించడానికి ఆ ప్రాంతం యొకు బాష యందు ప్రావీణ్యం ఎంతో అవసరము.

అల్లాహ్, అన్నిటి కంటే ముందు కలాన్ని సృష్టించారు. సందేశాలను ఒకరి నుండి మరొకరికి చేరువయ్యే ప్రక్రియలో, కలము, ముఖ్య పాత్ర పోషిస్తుంది. అందుకే, విశ్వవిద్యాలయాలు మరియు ధార్మిక సంస్థల తరువునుండి పత్రికలు ప్రచురింపబడతాయి. మన భారత దేశంలో ఈ పని, చాలా వరకు, ఉర్దూలోనే జరుగుతున్నది. మరియు కొన్ని ప్రాంతాలలోనైతే ఈ యొక్క దైవ కార్యం జరుగటేదు కూడా మరియు కొన్ని చోట్ల జరుగుతున్నా అది సున్నాతో సమానమే.

ఒక సారి నేను మా విద్యాలయం పని మీద ఒక గ్రంథాలయానికి వెళ్ళాను. అక్కడ ఇస్లాం యొక్క సాహిత్యాన్ని తెలుగులో చూసి చాలా ఆనందం కలిగింది. కానీ, ఒక విషయం తెలుసుకున్న తరువాత నాకు చాలా భాద వేసింది. ఎవరైతే అల్లాహ్ మరియు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు చూపిన దారిని వదిలి తమ మనసు చెప్పిన విధంగా ఇస్లామ్‌ను ప్రతిబంబిచేవారు రాసినవి అని తెలిసి మనసు భాదించింది. ఎవరైతే సిరాతె ముస్తఖీమ్‌లో నడుస్తున్నారో అంటే అల్లాహ్ మరియు ప్రవక్తలు చూపిన దారిలో నడుస్తున్నారో వారు రాసిన సాహిత్యాలు చాలా చాలా తక్కువగా ఉన్నాయి. ఈ రోజుల్లో ఉరూ రాని తెలుగు వారు ఇసాం గురించి తెలుసుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

ఎంతో కాలంగా, ఇస్లామీ సాహిత్యాన్ని తెలుగులో అనువదించే బాధ్యతను చేపట్టాలన్న తపన ఉండేది మరియు ఇప్పటికీ ఉంది. కానీ నా జీవితంలోని 50 సంవత్సరాలు ఈ ఇస్లామీ విశ్వవిద్యాలయాల సేవలోనే గడిచిపోయాయి. అంతే కాక చిన్ననాటి నుండి ఒక ప్రత్యేకమైన వాతావరణంలో పెరిగడం వలన తెలుగు నేర్చుకోవడానికి వీలు కలుగలేదు.

ఇస్లామీ సాహిత్యానిన తెలుగువారి వద్దకు చేర్చడమనే పుణ్య కార్యం, పెద్ద భాద్యతతో కూడుకున్న పని. దానిని ఎవరి చేతులలోనో లేక అవిశ్వాసుల చేతికో లేక సిరాతె ముస్తఖీమ్‌లో లేని వారి పై గానీ లేక అల్లాహ్ మరియు మన ప్రవక్తల సందేశాలను మన పెదలు అరం చేసుకున విదంగా అరం చేసుకోలేని వారి చేతులలో ఉంచలేము.

ఈ కారణాల వల్ల నా తపన ఒక కలగానే మిగిలిపోయింది. కానీ, శక్తి వంచన లేకుండా నేను ఈ కార్యం ఆరంభింపచేయమని, అల్లాహ్‌తో ప్రార్థన చేస్తుండేవాడిని.

అల్లాహ్, నన్ను ధార్మిక పనుల మీద లేక విద్యా పరంగా ఎన్నో సంవత్సరాల నుండి ఎన్నో గ్రామాలకు, పట్టణాలకు వెళ్ళే అవకాశాన్ని ప్రసాదించాడు. ధార్మిక భోదనలు చేయడానికి ఇప్పటికీ వెళుతూఉంటాను. ఎంతో మంది ముస్లిములు, ఇస్లాం స్వీకరించిన క్రైస్తవులు, వేరే మతస్థులు ప్రేమతో ఆప్యాయంగా వచ్చి కలుస్తారు. కానీ నా పరిస్థితి గురించి ఏమని వివరించను. మనసులో ఎంతో తపన ఉన్ననూ నేను వారికి రెండు ముక్కలు కూడా ఇస్లాం గురించి చెప్పలేక పోయేవాడిని. వారి దుస్థితి చూసి కూడా వారిని అల్లాహ్ మరియు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసలమ్ గారు బోధించిన రెండు విషయాలు కూడా వారికి చెప్పలేక కృంగిపోయేవాణ్ణి.

ఓ అల్లాహ్! నేను ఈ ప్రాంతం వాడినైననూ, ప్రాంతీయ భాష నేర్చుకోనందున నా తోటి వారి ముందు నుండి పరాయి వాడిలా వెళ్ళిపోవలసి వస్తోంది.

నాకు కనుక ఈ భాష తెలిసి ఉంటే, నా చేతనైనంత వరకు అవిశ్వాసులకు మీ గురించి వివరించి ఉండేవాడిని. మీకు ఇష్టమైన మరియు మీరు చూపిన సిరాతె ముస్తఖీమ్ వైపు, దారి తప్పిన వారిని ఆహ్వానించి ఉండేవాడిని. అత్యంత భాదాకరమైన విషయం ఏమిటంటే తెలుగు భాష పై పటుత్వమున్న ఖాదియానీలు, మున్కిరె హదీసు వారు మరియు క్రైస్తవులు దారి తప్పి ఉన్నవారిని మరింత దారి తప్పిస్తున్నారు.

నేను ఈ వృద్ధాప్యంలో ఏమి చేయగలను? అలాగని చేతులు కట్టుకుని కూర్చోవడం కూడా తెలివైన పని అనిపించుకోదు. అందుకుని మన యువ తరానికి ధర్మ ప్రచారంలో ప్రాంతీయ భాష యొక్క ప్రాముఖ్యాన్ని తెలియజేసూ ఈ దిశగా ఆలోచించాలన్న అవగాహన కలుగజేయడానికి కృషి చేస్తున్నాను.

మన పిల్లలు ఇంకా విద్యార్థి దశ లోనే ఉన్నారు. వారు పూర్తిగా తయారయ్యి రంగంలోకి దిగేందుకు ఇంకా కొంత సమయం పడుతుంది. వారు తయారయ్యేవరకు వేచి ఉంటే కలగరాని కష్టం కలుగుతుందేమోని భావించి ఎలాగో ఒక లాగా ఈ పనిని ప్రారంభించడం జరిగింది. దాని ఫలితమే, మీ చేతిలో ఉన్న ఈ పత్రిక. ఓ అలాహ్! మా ఈ ప్రయత్నమును తమ కరుణతో స్వీకరించమని ప్రార్థిస్తూ .....

ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

పత్రికా పర్యవేకులు మరియు వ్యవస్థాపకులు

అల్లాహ్ యొక్క ప్రవచనాలు

హజ్రత్ మౌలానా ముఫ్తీ షఫీ సాహెబ్ రెహ్మతులాహి అలైహ్

పారాయె అమ్మా – సూరతున్ నబా

అర్థం, పరమార్థం తెలుగులో

ఈ సూరహ్ మక్కాలో అవతరించింది.

రుకూలు : 2 **వాక్యాలు : 40**

బిస్మిల్లాహిర్ రెహ్మానిర్ రహీమ్

అనంత కరుణామయుడు, అమితమైన దయగలవాడైన అల్లాహ్ పేరుతో

1 అమ్మ యతసా అలూన్.

ఈ అవిశ్వాసులు దేని గురించి ప్రశ్నిస్తున్నారు?

2 అనిన్ నబయిల్ అజీమ్.

ఆ గొప్ప విషయం (1)గురించా,

(1) ఇక్కడ పేర్కొన్న 'విషయం' కయామత్ (ప్రళయం) మరియు పరలోకం. ఇక్కడ వాటి గురించే చర్చించబడినది.

3 అల్లజీ హుమ్ ఫీహి ముఖ్తలిఫూన్.

దేని గురించేతే వీరు తలా ఒక మాట అంటునారో (వాదించుకుంటునారో). (2)

(2) అవిశ్వాసులు, కయామత్ గురించి ఎన్నో (చాలా) విధాలుగా, సొంతగా కట్టు కథలు పుట్టించి మరీ మాట్లాడేవారు. కొందరు ఎగతాళి చేసి మాట్లాడేవారు. కొందరు దానికి వ్యతిరేకంగా సాక్ష్యాలు పుట్టించి వాదించేవారు. కొందరు, విశ్వాసులను, కయామత్ గురించి అది ఏమిటి ఇది ఏమటి అని ఒట్టి ప్రశ్నలు వేస్తూ తిరిగేవారు. ఆ ప్రశ్నలు, నిజంగా వాస్తవాన్ని గుర్తించడానికైతే, మంచి పని చేస్తున్నారు అని అనుకోవచ్చు. కానీ ఎగతాళి చేయడానికే ఆ పని చేసేవారు. పైన పేర్కొన్న ఆయత్‌లలో (వాక్యాలలో) ఇదే విషయం చెప్పబడింది.

4 కల్లా సయఅలమూన్

చూసూ ఉండండి! వీరందరికి అతి త్వరలో తెలిస్తుంది

5 సుమ్మ కల్లాసయఅలమూన్.

మరొకసారి. చూస్తూ ఉండండి! వీరందరికి అతి త్వరలో తెలిసుంది.

6 అలమ్ నజ్ అలిల్ అర్జ మిహాదా –

మేము భూమిని చదును చేయలేదా?

7 వల్ జిబాల అవ్ తాదా –

మరియు కొండలని (భూమిలో పాతుకుపోయే) మేకులుగా(చేయలేదా)?

8 వ ఖలక్నాకుమ్ అజ్వాజా

మరియు మిమ్మల్ని (ఆడ మగల) జంటలుగా సృష్టించి ఉన్నాము

9 వ జ అల్నా నౌమకుమ్ సుబాతా

మరియు మీ అలసటని దూరం చేయడానికి నిద్రను చేసాము (ఇచ్చి ఉన్నాము) –

10 వ జ అల్ నల్ లైల లిబాసా

మరియు రాత్రిని. పరదాలా ఏర్పాటు చేసి ఉన్నాము –

11 వ జ అల్ నన్ నహార మఆషా

మరియు పగలును, జీవనోపాధి సంపాదించడాని కని నిర్ణయించి ఉన్నాము

12 వ బనైనా ఫౌక కుమ్ సబ అమ్ షిదాదా –

మరియు మేమే మీ కోసం. మీ పెన. ఏడు పటిషమైవి (ఆకాశాలను) నిర్మించి ఉన్నాము

13 వ జ అల్నా సిరాజమ్ వహ్హాజా

మరియు మేమే, ఒక మండే దీపాన్ని (సూర్యుడ ను) సృష్టించాము–

14 వ అన్ జల్నా మినల్ ముత్ సిరాతి మా అు సజ్జాజా

మరియు మేమే, నిండుగా ఉన్న మేఘాల నుండి (మబ్బుల నుండి) జోరైన వర్షపు నీటిని కురిపిస్తున్నాము –

15 లి నుఖ్ రిజ బిహీ హబ్బమ్ వనబాతా

ఎందుకంటే, దాని నుండి ఆహార దాన్యాలు మరియు ఇతర కూరగాయలు పండించడానికి

16 వ జన్నాతిన్ అల్ ఫాఫా.

మరియు(అలాగే దట్టమైన తోటలు కూడా (పెంచడానికి వీలుగా) (3)

(3) మొదటి రెండు మూడు వాక్యాల తరువాత అల్లాహ్ తఆలా ఈ లోకంలో వ్యాపించి ఉన్న తన అపూర్వమైన సృష్టిని వివరిస్తూ ఇలా పేర్కొన్నారు, 'వీటన్నిటినీ, మనందరి ప్రభువైన అల్లాహ్ సృష్టించాడని, నువ్వు మన్ఞసాక్షిగా నమ్ముతున్నపుడు, ఈ లోకాన్నంతటినీ ఒక రోజు (ప్రళయ దినాన) సర్వ నాశనం చేసి, పున నిర్మిసారను (తిరిగి సృష్టిస్తారన్న) వాస్తవాన్ని ఎందుకు నమ్మలేక పోతునావు'.

17 ఇన్న యౌమల్ ఫస్ లి కాన మీకాతా

నమ్మండి,తీర్పు దినం (ఫలానా సమయం అని) నిర్ణయించబడి ఉన్నది

18 యౌమ యున్ ఫఖు ఫిస్ స్సూరి ఫతత్ తూన అఫ్ వాజా

సూర్ (శంఖం) పూరించబడిన రోజు, మీరందరూ గుంపులు గుంపులుగా వసారు

19 వ ఫుతిహతిస్ స్సమాఉ ఫకానత్ అబ్ వాబా

మరియు ఆకాశం తెరవబడుతుంది. ఎలాగంటే (అప్పుడు) దానిలో లెక్క లేనన్ని దారాలు ఏర్పడతాయి –

20 వ సుయ్యిరతిల్ జిబాలు ఫకానత్ సరాబా

మరియు పర్వతాలను నడిపించడం జరుగుతుంది. అప్పుడు అవి ఇసుక తూఫానులోని ఇసుక రేణువులను తలపిస్తాయి.

21 ఇన్న జహన్నమ కానత్ మిర్సాదా –

నమ్మండి! నరకం కాచుకుని కూర్చుని ఉన్నది –

22 లిత్ తాగీన మ ఆబా

అది (నరకం). దికారుల (మాట వినని వారి) నివాసము –

23 లాబిసీన ఫీహా అహ్ కాబా.

ఎందులో అయితే వారు ఏళ్ళ తరబడి ఉంటారో. (4)

(4) అరబీ భాషలో 'అహ్ కాబా' అనే పదం బహు వచనం. దాని ఏక వచనం 'హుక్‌బహ్'. అంటే 'చాలా సమయం' అని అర్థం. ఇక్కడ 'అహ్ కాబా' అంటే ఎవరి గురించెతే చెప్పబడుతోందో వారు నరకంలో ఒకటి తరువాత ఒకటి

అంటే 'చాలా సమయం' తరువాత మళ్ళీ 'చాలా సమయం' ఉంటారు. ఇలా జరుగుతూనే ఉంటుంది. అంటే ఒక్క మాటలో చెప్పాలంటే ఎన్నటికీ వారు నరకంలోనే ఉంటారు.

కొందరు ఈ వాక్యానికి ఇలా అర్ధం చేసుకున్నారు. పైన పేర్కొన్న నరక వాసులు చాలా సంవత్సరాలు నరకంలో శిక్ష అనుభవించిన తరువాత వారిని స్వర్గంలోనికి పంపబడతారని చెబుతారు కాని అది తప్పు, అలా కాదు. వాళ్ళు తప్పుగా అర్ధం చేసుకుని ఉన్నారు. ఎలాగంటే, అల్లాహ్ తఆలా ఖుర్ఆన్‌లో చాలా చోట్ల, అందరికీ అర్ధమయ్యే రీతిలో, 'వారు ఎన్నటికీ అందులో నుండి బయటకు రాలేరు' అని చెప్పి ఉన్నాడు. ఉదాహరణకి సూరహ్ మాయిదహ్ **(5/37)** చదవండి.

24 లా యజూకూన ఫీహా బర్ దమ్ వలా షరాబా

అందులో వారు చల్లదనం అనుభవించలేరు, మరియు త్రాగడానికి కూడా ఎటువంటి వస్తువును అనుబవించలేరు (లభించదు, దొరకదు)

25 ఇల్లా హమీమమ్ వ గస్సాకా

వేడి నీళ్ళు మరియు చీము నెత్తురు తప్ప (త్రాగడానికి ఏమీ దొరకవు)

26 జజా అమ్ విఫాకా. ఇవి అన్నీ వాళ్ళకు లభించవలసిన ప్రతిఫలలే.

27 ఇన్నహుమ్ కానూ లా యర్జూన హిసాబా

వారు (ఇహ లోకంలో చేసిన పనులకు) లెక్కలు అడగబడతాయన్న విషయాన్ని విశ్వసించేవారు కాదు.

28 వ కజ్జబూ బి ఆయాతినా కిజ్జాబా.

మరియు, వారు మా యొక్క ఆయాత్‌లను (మేము పంపిన ఖుర్ఆన్ యొక్క వాక్యాలను) అబద్ధాలని చేప్పేవారు.

29 వ కుల్లషైఇన్ అహ్సాయ్‌నాహు కితాబా

మరియు మేము, ప్రతీ ఒక్క విషయాన్ని రాసి ఉంచి భద్ర పరిచి ఉన్నాము

30 ఫజూకూ ఫలన్ నజీదకుమ్ ఇల్లా అజాబా.

'ఇప్పుడు రుచి చూడండి! ఎందుకంటే. మేము మీ యొక్క శిక్ష తప్ప వేరే వేటినీ అదికం చేయము '.

ఖుర్‌ఆన్‌లో

వివరించబడ్డ వాస్తవిక ఘటనలు

ఈ భూలోకానికి మన తండ్రిగారు అయిన ఆదమ్ అలైహిస్సలాము గారు రాక ముందు, ఇక్కడ జిన్నాత్ అనే జీవులు ఉ-ండేవి. వాటిలో చాలా తెగలు ఉండేవి. అంతే కాక వారు ఈ ప్రపంచంలో హాయిగా ఉండసాగారు. కాలం గడిచే కొద్దీ వారు ఒకరిని ఒకరు చంపుకోసాగారు. మరియు అరాచకాన్ని సృష్టించ సాగారు.

ఈ పరిస్థితిని చూసి, అల్లాహ్, భూమి పైకి తన దూతలను పంపించారు మరియు అరాచకాలని చేసే జిన్నాత్‌లను అంతంచేసి, తిరిగి ఈ ప్రపంచాన్ని తీర్చిదిద్దాల్సిందిగా ఆదేశించారు. ఆదేశాలను పాటిస్తూ, దైవ దూతలలు, ఆ జిన్నాత్‌లలో అరాచకాలను చేసే వారిని ఈ లోకం నుండి చెరిపివేశారు. ఎవరైతే తప్పించుకునారో వారు కొండలలో మరియు అడవులలో తల దాచుకున్నారు.

జిన్నాత్‌లను ఏరిపారి వేసిన తరువాత, అల్లాహ్, మనుషులను సృష్టంచాలని తలచారు. తన తలంపును దైవ దూతల ముందు ఉంచారు. అప్పుడు దైవ దూతలు, 'ఈ మనుషులు కూడా జిన్నాత్‌ల లాగానే భూమి పై అరాచకాలను చేస్తారు' అని వద్దన్నారు. అంతే కాక, 'మీ మాట శిరసా వహించడానికి మేము ఉండగా తిరిగి ఒక కొత జీవి ఎందుకు' అని పశించారు.

కానీ అల్లాహ్ తమ ఇష్టానుసారంగా, ఒక కొత్త జీవి, మనిషికి ప్రాణం పోసారు. అలా మొట్టమొదటి మనిషి అయిన ఆదమ్ (అలైహిస్సలామ్)ను సృష్టించారు. అంతే కాక ఈ మానవుడు దైవదూతల కంటే గొప్ప అని అందరికీ తెలియ చేయాలని అనుకున్నారు. తమ చుట్టూ ఉన్న వాటి గురించి తెలపమని దైవదూతలను పశించారు. దానికి ఆ దెవదూతలు సమాదానం చెపలేక పోయారు.

ఆ తరువాత, అల్లాహ్, ఆదమ్ అలైహిస్సలామ్‌ను చెప్పమన్నారు. అప్పుడు ఆదమ్ (అలైహిస్సలామ్) గారు అన్నీ కచ్ఛితంగా వివరించారు. దానికి దైవ దూతలందరూ ఆశ్చర్యపోయారు. అప్పుడు, అల్లాహ్, వారందరినీ (దైవదూతలను) ఆదమ్ (అలైహిస్సలామ్) గారి ముందు (గౌరవార్థం) మోకరిల్లమని ఆదేశించారు. ఆ సమయమున ఒక్క 'ఇబ్లీస్' తప్ప ప్రతీ ఒక్కరూ ఆ ఆదేశాన్ని శిరసావహించారు. ఇబ్లీసు మాత్రము అల్లాహ్ యొక్క ఆదేశాన్ని వినకపోవడమే కాక, తాను అగ్నితో సృష్టించబడ్డానని మరియు మట్టితో సృష్టించబడ్డ ఆదమ్ (అలైహిస్సలామ్) కంటే గొప్పవాడినని ప్రగల్భాలు (గొప్పలు) పలకసాగాడు. అంతేకాక ఆదమ్ (అలైహిసలామ్) ముందు మోకరిలి తన ఔనత్యాన్ని తగ్గించుకోనని చెప్పసాగాడు.

సమస్త సృష్టి యొక్క ఎకైక ప్రభువైన అల్లాహ్‌కు ఈ ప్రగల్భాలు నచ్చలేదు. అల్లాహ్, ఇబ్లీసును తన యొక్క దర్బారు నుండి వెలి వేసారు. ఆదమ్ (అలైహిస్సలామ్)తో సంతుష్టుడైన అల్లాహ్, అతనిని స్వర్గంలో ఉండమని ఆదేశించారు. అప్పుడు ఆదమ్ (అలైహిస్సలామ్) తనకు ఒక జోడిని ఇవ్వమని ప్రార్థించారు. అల్లాహ్, ఆ కోరికను మన్నించి, అతనికి ఒక ఆడజోడి అయిన హవ్వా (అలైహిస్సలామ్)ను ప్రసాదించారు. మరియు స్వర్గంలో ఉన్న నిషేధించబడిన పండుని (దేని రుచి చూడడం వల్ల అల్లాహ్ యొక్క సహచర్యం దూరం అవుతుందో) దానిని ఎటి పరిసుతులలోనూ తినవదని వారించారు.

అలా అలా ఆదమ్ మరియు హవ్వా (అలైహిముస్సలామ్) స్వర్గంలో హాయిగా ఉండసాగారు మరియు స్వర్గలోక సుఖాలను అనుభవించసాగారు. ఇదంతా ఇబ్లీసు చూస్తూ ఉండలేకపోయాడు. ఎలాగైనా వారిద్దంరికీ నిషేధించబడ్డ పండు రుచి చూపించాలని కుట్రపన్నాడు. ఆ వలలో చిక్కుకుని ఆదమ్ మరియు హవ్వా (అలైహిముస్సలామ్) నిషేధించబడ్డ పండుని తిన్నారు. అలా తిన్న వెంటనే, వారు వేసుకున్న బట్టలు జారిపోసాగాయి. ఎప్పుడైతే వారి మర్మాంగాలు కనపడసాగాయో, వారిద్దరూ సిగ్గుతో తమనితాము ఆకులతో కప్పుకోసాగారు. వదన పనిని చేసిన వారిదరినీ,

అలాహ్, స్వర్గం నుండి వెలి వేసారు.

అల్లాహ్ నుండి దూరం చేయబడ్డ వెంటనే ఆదమ్ మరియు హవ్వా (అలైహిముస్సలామ్) ఎంతగా ఏడ్చారంటే కంటిలోని కన్నీరు ఇంకి పోయి రక్తం ఏరులై పారు సాగింది. వారిద్దరూ తాము చేసిన తప్పుకు మనఃస్ఫూర్తిగా పశ్చాత్తాపం చెందడం చూసి చివరకు అల్లాహ్ వారిని క్షమించివేసారు. కానీ స్వర్గానికి పంపే బదులు వారిని, శిక్ష నిమిత్తం కొన్ని సంవత్సరాలు, భూమిపైకి పంపారు. అలా మనందరి మూల పురుషుడు మరియు మానవత్వానికే తండ్రి అయిన ఆదమ్ (అలైహిస్సలామ్) మరియు తల్లి అయిన హవ్వా (అలైహిస్సలామ్) గారు భూమిపెకి వచారు మరియు బూమిపె మానవ మనుగడకు పునాదులు వేసారు.

హదీసు ఆణిముత్యాలు

మౌలానా **ముహమ్మద్ మంజూర్ నోమానీ** రెహ్మతులాహి అలైహి

బుఖారీ మరియు ముస్లిమ్‌లలో పేర్కొనబడినటు వంటి ఒక హదీసు యొక్క అనువాదము

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా ఉ-పదేశించారని హజ్రత్ హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు గారు నివేదించారు: 'ప్రళయ దినాన (మానవులందరూ ఎప్పుడైతే ఆందోళన చెంది ఉంటారో మరియు చెప్పలేని దుర్భర స్థితిలో ఉంటారో), అప్పుడు వీరిలోని కొందరు (మానవత్వానికే తండ్రి మరియు మొట్ట మొదటి ప్రవక్త) హజ్రత్ ఆదమ్ అలైహిస్సలామ్ గారి వద్దకు చేరి (ఈ యొక్క దుర్భర స్థితి నుండి బయటకు తీయమని), అల్లాహ్‌ను తమ తరుపున సిఫారసు చేయవలసిందిగా విన్నవించుకుంటారు. దానికి సమాధానంగా (హజ్రత్ ఆదమ్ అలైహిసలామ్ గారు), నేను అందుకు తగిన వాడను కాదు కానీ, హజత్

ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారి దగ్గరకు వెళ్ళండి (వారికి విన్నవించండి). ఎందుకంటే, వారు, రహ్మాన్ (అల్లాహ్) యొక్క ప్రియమైన దాసులు.

(ఆదమ్ గారు చెప్పిన విధంగానే) వారందరూ హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ వద్దకు వెళతారు (మరియు తమందరి తరుపున వారిని సిఫారుసు చెయ్యవలసిందిగా విన్నవించుకుంటారు). దానికి సమాధానంగా (హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారు), నేను అందుకు తగిన వాడను కాను. కానీ (మీరొక పని చెయ్యండి), మీరందరూ హజ్రత్ మూసా అలైహిస్సలామ్ వద్దకు వెళ్ళండి. ఎందుకంటే వారు అల్లాహ్‌తో మాటాడి ఉన్నారు. (బహుశా వారు సిఫారసు చెయ్యవచ్చు) అని సమాధానమిచ్చారు.

అలా వారందరూ హజ్రత్ మూసా అలైహిస్సలామ్ గారి వద్దకు వెళ్ళారు (మరియు తమ తరుపున సిఫారసు చెయ్యమని విన్నవించుకున్నారు). వారందరికీ సమాధానమిస్తూ, నేను ఆ పనికి తగిన వాడను కాను. మీరు హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ వద్దకు వెళ్ళండి. వారు రూహుల్లాహ్ (అల్లాహ్ చేత పంపబడిన ఆత్మ) మరియు వారు కలిమతుల్లాహ్ (అల్లాహ్ యొక్క వాక్కు). (బహుశా వారు అల్లాహ్ యొక్క సన్నిధిలో సిఫారసు చేయగలరేమో) అని పేర్కొన్నారు.

వారందరూ ఈసా అలైహిస్సలామ్ గారి వద్దకు వెళ్ళగా, నేను ఆ పనికి తగినవాడను కాను. మీరు (చివరి ప్రవక్త అయిన) హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వద్దకు వెళ్ళండి, అని సమాధానమిచ్చారు.

అప్పుడు వారందరూ నా వద్దకి వస్తారు. ఈ పనిని నేను మాత్రమే చెయ్యగలనని చెప్పి అదే విషయాన్ని అనంత కరుణామయుడైన అల్లాహ్ యొక్క సన్నిధిలో హాజరై వేడుకుంటాను. అప్పుడు నాకు అల్లాహ్ తరుపు నుండి వారి కొరకు (మానవుల కొరకు) సిఫారసు చేయడానికి అనుమతి లభిస్తుంది మరియు అల్లాహ్‌ను స్తుతించడానికి ప్రత్యేకమైన స్తోత్రములు మనసులో (అల్లాహ్ చేతనే) ఆవిష్కరించబడతాయి. నేను ఆ స్తోత్రాల అనుగుణంగా అల్లాహ్‌ను అవి

విధాలుగా ప్రార్థిస్తూ ప్రార్థిస్తూ సాష్టాంగ నమస్కారము చేస్తాను. (అలా వారం రోజుల పాటు ఉంటారని ముసదె ఎహ్మద్ అనే ఒక హదీసు పుస్తకంలో పేర్కొనబడి ఉంది).

అప్పుడు కరుణామయుడైన అల్లాహ్ కరుణించి, 'ఓ ముహమ్మద్!

తల పైకెత్తు. నీకు ఏమి కావాలో కోరుకో. ఆ కోరికను తీరుస్తాను. ఏమి కావాలో అడుగు. నేను ఇస్తాను. ఏమైనా సిఫారిసు ఉంటే చెయి.. నేను ఆ సిఫారసును ఆమోదిసాను.' ఆని సెలవిసారు.

దానికి నేను, 'ఓ మా ప్రభూనా! నా సమాజం, నా సమాజం. (నా యొక్క సమాజం పై కనికరముంచి వారిని క్షమించు)' అని వేడుకుంటాను. దానికి వారు (అల్లాహ్), 'సరే! నీవు కోరినట్టుగానే, నీ సమాజంలో ఎవరి మనససులలోనైతే ఓటు గింజంత అయినా ఈమాన్ ఉనా, వారిని (పాపాతుల నుండి) వేరు చేసుకో '. అని అనడం జరుగుతుంది.

మళ్ళీ నేను మనసులో ఆవిష్కరించబడిన స్తోత్రాలను పఠిస్తూ , సాష్టాంగ నమస్కారం చేస్తూ అల్లాహ్‌ను కీర్తిస్తాను. దానికి అల్లాహ్ ముగ్దుడై, 'ఓ ముహమ్మద్! తల పైకెత్తు. ఏమి చెప్పాలనుకుంటున్నావో చెప్పు. నేను వింటాను. ఏమి కావాలో కోరుకో. నీ కోరిక తీరుస్తాను. ఏదైనా సిపారసు చేయాలనుకుంటే చేయి. నీ సిపారసును ఆమోదిస్తాను.' ఆని అన్నారు. దానికి, 'ఓ మా ప్రభువా! నా అనుచర సమాజం, నా అనుచర సమాజం' అని అంటాను. అప్పుడు అల్లాహ్, 'సరే. ఎవరి మనసులోనైతే ఆవగింజంత విశ్వాసమైనా ఉన్నట్లైతే వారిని బయటకు తీసుకో (నరకం నుండి)' ఆంటారు. నేను వారి ఆజ్ఞను సిరసావహిస్తాను (ఎవరి మనసులోనైతే ఆవ గింజంత విశ్వాసమునన్నూ వారిని నరకం నుండి బయటకు తీసుకువసాను).

మళ్ళీ నేను అనంత కరుణామయుడైన అల్లాహ్ సన్నిధిలో హాజరై అదే స్తోత్రంతో ఆయన్ని కీర్తిస్తూ సాష్టాంగ నమస్కారం చేస్తాను. అప్పుడు, 'ఓ ముహమ్మద్! తల పైకెత్తు. ఏమి చెప్పాలనుకుంటున్నావో చెప్పు. నేను వింటాను. ఏమి కావాలో కోరుకో. నీ కోరిక తీరుస్తాను. ఏదైనా సిఫారసు చేయాలనుకుంటే చేయి. నీ సిఫారసును ఆమోదిసాను.' అని అనారు.

దానికి, 'ఓ మా ప్రభువా! నా అనుచర సమాజం, నా అనుచర సమాజం' అని అంటాను. అప్పుడు అల్లాహ్, 'సరే. ఎవరి మనసులోనైతే ఆవగింజ కంటే తక్కువ విశ్వాసమున్నా వారిని బయటకు తీసుకో (నరకం నుండి)' అంటారు. నేను వారి ఆజ్ఞను సిరసావహిస్తాను (ఎవరి మనసులోనైతే ఆవ గింజ కంటే తక్కువ పరిమాణంలో విశ్వాసమునసూ వారిని నరకం నుండి బయటకు తీసుకువసాను).

మళ్ళీ నేను నాలుగవ సారిగా అనంత కరుణామయుడైన అల్లాహ్ సన్నిధిలో హాజరై అదే స్తోత్రంతో ఆయన్ని కీర్తిస్తూ సాష్టాంగ నమస్కారం చేస్తాను. అప్పుడు, 'ఓ ముహమ్మద్! తల పైకెత్తు. కావలసినది అడుగు, నీకు ఇవ్వబడుతుంది. ఏదైనా చెప్పాలనుకుంటే చెప్పు. నీ మాట వినడం జరుగుతుంది. ఏమి కావాలో కోరుకో. నీ కోరిక తీర్చబడుతుంది. ఏదైనా సిఫారసు చెయ్యాలనుకుంటే చేయి. ఆమోదించబడుతుంది' అని అంటారు.

అప్పుడు నేను, 'ఓ ప్రభువా! ఎవరైతే <u>లా ఇలాహ ఇల్లల్లాహ్</u> అని పలికారో, వారి కోసం (సిఫారసు చెయ్యడానికి) అనుమతివ్వండి' అని వేడుకుంటాను.

అప్పుడు అల్లాహ్, ఇది నీ పని కాదు. కానీ నా గౌరవం, నా గొప్పదనం, నా అత్యుత్తమ స్థానం సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. ఎవరైతే <u>లా ఇలాహ ఇల్లల్లాహు</u> అని పలికారో, వారందరినీ నేను నరకం నుండి బయటకు తీసాను' అంటారు.

(రవాహు బుఖారీ వ ముస్లిం)

మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి

జీవిత చరిత

మౌలానా అబ్దుల్ ఖవీ సాహబ్

మనందరి ప్రభువైన అల్లాహ్‌ను తెలుసుకోవాలంటే మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని అర్థం చేసుకోకుండా అసాధ్యం. మన ప్రభువైన అల్లాహ్ తన ప్రియమైన దాసుడైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ను తనకు ఇష్టమైన రీతిలో మలిచారు. అంతేకాక, అల్లాహ్‌ను ఏవిధంగా ఆరాధించాలో తెలియాలంటే, మన ముందున్న ఏకైక నమూనా మరియు ఆదర్శమూర్తి, మన ప్రవక్తే.

వీరు సంతసిస్తే, అల్లాహ్ సంతోషించినట్లే. వీరి ద్వేషానికి గురైనట్లైతే, అల్లాహ్ యొక్క ద్వేషానికి కారణమైనట్లే. వీరు నడిచిన దారి, అల్లాహ్‌కు నచ్చిన దారి (సిరాతె ముసఖీమ్). వీరి పత్యే.కత, ప్రళయ దినం వరకు వచ్చే మానవులకు ఒక *encyclopedia*, అల్లాహ్ పంపిన గ్రంథం, అల్ ఖుర్ఆన్. వీరి కిబ్లా, అల్లాహ్ యొక్క కిబ్లా, కాబతుల్లాహ్. వీరి నినాదం, అల్లాహ్ వైపునకు ఆహ్వానం, లా ఇలాహ ఇల్లల్లాహ్. వీరు, అల్లాహ్ యొక్క ప్రియమైన బానిస మరియు పవక. వీరు అలాహ్ యొక, పేమ పొందినవారు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ తమ జీవితంలోని మొదటి నలభై సంవత్సరాలు అల్లాహ్ యొక్క ధ్యాసనే తన శ్వాసగా జీవించారు మరియు అల్లాహ్ యొక్క ఆజ్ఞ కొరకు వేచి చూస్తూ గడిపారు. వారి జీవితంలోని మిగితా ఇరవై మూడు సంవత్సరాలు, అల్లాహ్ యొక్క ఆజ్ఞను తూ.చా తప్పకుండా పాటించారు మరియు తద్వారా దారి తప్పి ఆ మానవులను తమ ప్రభువైన అల్లాహ్ వైపునకు ఆహ్వానించారు. ఒకే ఒక్క దేవుడైన అల్లాహ్ వైపు ఆహ్వానించే సమయంలో అడ్డుతగిలిన వారికి అర్థం అయ్యేలా వివరించి వారిని విశ్వాసుల జాబితాలో చేరడానికి తన వంతు పయత్నం

చేసేవారు. ఎక్కువ సంధర్భాలలో సఫలీకృతులు కూడా అయ్యారు. కానీ సైతాను వలలో పడి, అర్ధం చేసుకోకుండా. దెవ కార్యానికి అడు పడిన శతువులను అణగదొక్కారు.

ఈ ప్రపంచానికి, ప్రభువైన ఆ అల్లాహ్ యొక్క ఏకత్వాన్ని మరియు తన ప్రవక్త తత్వాన్ని ఎలుగెత్తి చాటి చెప్పారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తమ జీవితంలో ఈ యొక్క విశ్వాసాన్ని దూరదూరాల వరకు వ్యాపింపజేసారు. అంతే కాక తన జీవితంలోని ఆఖరు సమయంలో, తన అనుచరులను ప్రపంచ నలుమూలలకు, ఈ విశ్వాసాన్ని అందరికీ తెలియజేయమని మరియు దాని వైపు ఆహ్వానించమని, పంపారు. ఎందరో దైవ ప్రవక్తలను (సుమారుగా లక్షా ఇరవై నాలుగు వేల మందిని) చూచిన ఈ ఆకాశం యొక్క ముసలి కళ్ళు. ఇటువంటి పరిపూరమెన పవకను చూడనేలేదు.

ఎవరి గురించైనా తెలుసుకోవాలంటే ం సాధారణంగా మనం చే సే పని ఏమిటంటే వారి వారి అనుచరులో లేక వారిచేత సహాయం పొందిన వారిని అడిగి తెలుసుకుంటాము. అదే వారి వారి శత్రువులను అడిగితే ...... దీనికి భిన్నంగా మన ప్రవక్త గారి గురించి తెలుసుకోవాలంటే విశ్వాసం స్వీకరించినవారి జ్ఞాపకాలను మరియు వారి మాటలను పక్కకు పెట్టండి. ఎందుకంటే, 1400 సంవత్సరాల తరువాత వింటుంటే వారి చెప్పే వాస్తవాలు మనకు అతిసయోకిగా అనిపిసాయి. అది మన ఖర. అనుకోండి. అది వేరే విషయం.

మన ప్రవక్త గారి బద్ధ శత్రువైన అబూ తాలిబ్, మన ప్రవక్త గారి గురించి ఏమని అన్నారో ఒక సారి చూద్దాం. 'ఆ మనోహరమూర్తి, ఎవరి పేరు చెప్పి మబ్బులను వర్షం కురిపించమని ఆడుగుతామో, అనాధల చేయూతో మారియు విధవల గౌరవమో (అంటే విధవులకు ఈ సమాజంలో గౌరవమైన స్థానం కల్పించినవారో)....'. ఇది మన ప్రవక్తను ఒక శత్రువు పొగిడిన వైనం. చెప్పుకుంటూ పోతే ఇటువంటివి ఎన్నో, ఎన్నెన్నో.

అలాహ్! ఎంతటి మనోహరమెన వ్యకిని . ఎంత మదురమెన పవరనతో

సృష్టించావయ్యా. వారి తియ్యటి పేరును (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్) పిలవాలంటే, మన రెండు పెదవులు ఒక దానితో మరోటి ముద్దాడినదే వెలువడదు.

ప్రవక్త గారి అనుచరుల కాలంలో, నలుగురు ఒక చోట చేరితే వారి యొక్క సమావేశాలలో ప్రవక్త గారి నడత, వారి అలవాట్లు, వారి తీవి, వారు ఉపద్భోదలు, వారి అందచందాల గురించే చర్చించుకునేవారు. వీరి తరువాత కాలం వారు ప్రవక్త గారి గురించి వారి యొక అనుచరగణాని అడిగి మరీ తెలుసుకునేవారు.

మనం జీవించాలంటే గాలి ఎంత ముఖ్యమో, మన యొక్క ఆత్మ పరమాత్మను తెలుసుకోవాలన్నా, కలవాలన్నా, మెప్పించి స్వర్గానికి వెళ్ళాలన్నా మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి గురించి తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. మన శరీరానికి గాలి ఎంత అవసరమో, మన ఆత్మకు కూడా ప్రవక్త గారి ప్రేమ కూడా అంతే అవసరము. వారు చెప్పిన విషయాలను తెలుసుకోవడం మరియు వాటిని అనుసరించడం కూడా అంతే ముఖ్యము. ఇహలోకం మరియు పరలోకంలో విజయం సాధించాలంటే, వారిని అనుసరించడం వల్లే సాధ్యమౌతుంది.

మన ప్రభువైన అల్లాహ్ యొక్క ప్రేమను పొందాలంటే, మన మదిలో, ప్రవక్త గారి ప్రేమను, వారి ఇష్టాన్ని మన ఇషంగా మరియు వారి దే.పాని మనదిగా భావిస్తేనే సాధ్యం అవుతుంది.

శరీరానికి ఆత్మ, కళ్ళకి చూపు మరియు ఆత్మలో జీవం ఎంత ముఖ్యమో, మనందరికీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి గురించి తెలుసుకోవడం కూడా అంత కంటే ముఖ్యము. కళ్ళు మూసి కళ్లు తెరిచేంత సేపు అయినా మనము ప్రవక్త గారి గురించి గానీ లేక వారు భోదనలు గానీ విస్మరిస్తే, మన మనసు బంజర భూమిలా తయారు అవుతుంది. ఈ విషయం ఒక్క జీవం ఉన్న మనసుకి మాత్రమే అర్థమౌతుంది. జీవంలేని మనసుకి అర్థం కాదు. దానికి బంజరు భూమి అయినా, సారవంతమైన భూమి అయినా ఒకటే. తేడా తెలియదు. ఒక టి మాతం సపంగా చెపవచు.

ఎవరి మనసు అయితే ప్రవక్తగారి పేమ కాక ఇతరతా విషయాలతో నిండి ఉందో, అది కచ్చితంగా ఎడారే.

చెప్పదలచింది ఏమిటంటే, ప్రవక్త గారిపై ప్రేమ అభిమానాలు కలిగి ఉండడం, ఇస్లామీ విశ్వాసంలోని భాగమే. ఒక రకంగా ఆలోచించి చూస్తే, వారి గురించి తెలుసుకోవడం, వారిపై ప్రేమాభిమానాలు కలిగి ఉండడం మరియు వారిని అనుసరించడం అంటే వారు చేసిన విధంగా మరియు వారు చెప్పిన విదంగా అనుసరించడం. మన పరనల సింహ బాగం అని చెపుకోవాలి.

ప్రస్తుత పరిస్థులలో మనందరం, ముఖ్యంగా యువకులు మరియు ఈ తరం మరియు రాబోయే తరాల వారు జీవితంలో ఒక్కసారైనా మన ఆఖరి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి జీవిత చరిత్రను తెలుసుకోవాలి. అలా చేయుడం వల్ల ఇస్లాంను సిరిగ్గా అర్థం చేసుకోగలుగుతాము. అల్లాహ్ యొక్క కరుణా కటాక్షాలు మనపై కురుస్తాయి. మన జీవితాలు చెడు నుండి మంచి వైపు, రాక్షసత్వాన్ని వీడి మానవత్వం వెపు మరియు ముఖ్యంగా సెతాను వీడి మనందరి పభువెన అలాహ్ వైపు మళ్ళుతాయి.

ఓ అల్లాహ్! మములను సిరతె ముసఖీమ్ పె ఎలకాలము ఉండేలా అనుగహించుము.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మనకందించిన వైద్యం

హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా తల్బీనా చేసి తినపించమని చెప్పేవారు మరియు ఇలా చెప్పారు, 'నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసలమ్ గారు చెబుతుంటే విన్నాను, తల్బీనా అనారోగ్యంగా ఉన్నవారి మనసుకి ప్రశాంతత చేకూరుసుంది మరియు వారి బాదను దూరం చేసుంది'. (బుఖారీ 5689)

<u>వివరణ:</u> బార్లీ పొడిగా చేసి దానిని పాలలో ఉడికించిన తరువాత అందులో తియ్యదనం కోసం తేనె కలిపితే. అదే తలీనా.

బిస్మిల్లాహి-ర్రహ్మాని-ర్రహీమ్

ప్రపంచ నాగరికత - ఆఖరి ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లమ్

క్రీ.శ. 6వ శతాబ్దంలో అంటే ఆఖరి ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లమ్ పుట్టక ముందు ప్రపంచం అంధకారంలో మునిగి ఉన్నది. ఆ రోజుల్లో సృష్టిని దేవుని సమానంగా చూసేవారు మరియు విగ్రహారాధన వంటి అంశాలు సర్వసాధారణం అయిపోయాయి. మానవత్వం, గౌరవ మర్యాదలు మొదలైనవి మనుష్యులలో నశించిపోయాయి. ఇతరులకు హాని కలిగించడం, చంపుకోవడం, ఒకరిని ఒకరు నాశనం చేసుకోవడం అలవాటుగా మారిపోయింది.

మంచితనం, ఔదార్యం మనుష్యులలో మచ్చుకైనా లేకుండా పోయాయి. ధనవంతులు పేదవారిపైన, బలవంతులు బలహీనులపైన ఆధిపత్యం చలాయించేవారు. న్యాయం, ధర్మం, నీతి, నిజాయితి వంటి సామాజిక అంశాలు అన్యాయం, అధర్మం, అవినీతి ముందు మోకరిల్లిపోయాయి.

ఈ సమస్త సృష్టిని మరియు చెట్లను, రాళ్ళను, జంతువులను, క్రిమి కీటకాలను అంతే కాకుండా ఊహాజనితమైన రూపాలను సైతం పూజించేవారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ సృష్టిలో వేటివల్ల హాని కలుగుతుందో మరియు వేటివల్ల లాభం చేకూరుతుందో వాటిని దైవములుగా భావించి వాటిని పూజించ సాగారు.

ఆడ పిల్లలను బ్రతికి వుండగానే పాతిపెట్టేయడం, ప్రయాణీకులను దోచుకోవడం, అమాయకులను మరియు ఎటువంటి పాపం ఎరుగని వారిని నిర్దాక్షిణ్యంగా చంపటం సర్వసాధారణం అయిపోయింది.

చిన్న చిన్న విషయాలను భూతద్దంలో చూసి వాటి గురించి కొట్లాడుకోవటం అలవాటుగా మారిపోయింది. వీటి వల్ల పెద్ద పెద్ద యుద్ధాలు జరిగేవి.

రాజులు, ధనవంతులు మదాంధకారంతో పేదవారిపై అక్రమాలకు పాలుపడేవారు. వాళ్ళు భోగభాగ్యాలను, జంతువులకంటే హీనమైన రీతిలో అనుభవించేవారు. అటువంటి దయనీయ పరిస్థితుల్లో దిక్కుతోచక, గత్యంతరం లేక సామాన్య ప్రజలు మరియు దేవుని యందు భక్తిభయం వున్న వారు పట్టణాలను వదలి అడవులకు, ఎడారులకు వలస పోయి దేవుని ధ్యాన మందిరాల్లో తల దాచుకుని జీవించసాగారు.

ఈ నాటి సభ్య సమాజం కనీసం కలలో కూడా ఆలోచించలేని, లెక్క లేనన్ని అసాంఘిక కార్యకలాపాలు జరిగేవి. ఆ రోజుల్లో పేదవారు పేదరికం భరించలేక, అప్పుల బాధలను తట్టుకోలేక సొంత పిల్లలను సైతం అమ్మి వేసుకునేవారు.

(ముఫక్కిరే ఇస్లామ్ మౌలానా సయ్యద్ అబుల్ హసన్ అలీ నద్వీ రహ్మతుల్లాహిఅలైహ్ గారు రాసిన "నబీ-ఎ-రెహ్మత్" పే: 48-116 చదివితే ఆ నాటి పరిస్థితుల గురించి బాగా అర్థం చేసుకోవచ్చు.)

<u>ఆ నాటి స్త్రీ</u>

ఇంకా చెప్పాలంటే తమ తమ భార్యలను పణంగా పెట్టి జూదమాడేవారు. ఆ రోజుల్లో స్త్రీని ఒక ఆట వస్తువుగాను మరియు అంగడి బొమ్మగాను చూసేవారు. స్త్రీ యొక్క విలువ, మానమర్యాదలు జీవం లేని వస్తువులకంటే దిగజారిపోయింది. రాజులు, ధనవంతులు తమకు ఇష్టమొచ్చినప్పుడు స్త్రీలను కానుకగా ఇచ్చేవారు. స్త్రీని ఒక వారసత్వ సంపదగా భావించి ఒకరి తరువాత ఒకరు అనుభవించేవారు. కొంతమంది స్త్రీలలో ధైర్యం ఉన్నా మగవారి క్రూరత్వం, సమాజంలోని సోకడల వల్ల నిస్సహాయులై జీవితం గడిపేవారు. ఒక్క మాటలో చెప్పాలంటే,

ఆ రోజుల్లో మానవత్వం అంధకారంలో గతి తప్పి జీవితం సాగిస్తున్నది.

<u>శుభప్రదమైన ఆరంభం</u>

ఎప్పుడైతే మనిషి తను మనిషినని మరచి దేవుణ్ణి, దైవకార్యాన్ని మరచి జంతువులాగ జీవించడం మొదలు పెడతాడో, మన అందరి ప్రభువైన అల్లాహ్, తన బానిసలకు అంటే మనుష్యులకు కర్తవ్యం గుర్తు చేయడానికి వారిలో ఒకరిని ప్రవక్తగా చేసి ముందుకు పంపుతాడు.

మానవత్వం దిగజారిన వేళ, అంధకారంలో కాంతి పుంజంలా, మానవత్వానికి మార్గదర్శనం చేయటానికి అఖరి ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లమ్‌ను ఈ భులోకంలో సాక్షాత్కరింపాడు.

మక్కా నగరంలో 'అబ్రహ' సంఘటన జరిగిన 50 రోజుల తరువాత 09 రబీయుల్ అవ్వల్, ఆముల్ ఫీల్ *, అనగా ఏప్రిల్ 12, క్రీ.శ 571 సోమవారం తెల్లవారు జామున సూర్యోదయం కంటే ముందు, 14 సంవత్సరాల వితంతువు హజ్రత్ ఆమినా రజియల్లాహుఅన్హు మరియు 24 సంవత్సరాల వయస్సు గల

హజ్రత్ అబ్దుల్లాహ్ రజియల్లాహుఅన్హు లకు (ఈయన ప్రవక్తగారు జన్మించే సమయానికి చనిపోయినారు) అల్లాహ్ యొక్క ప్రీతి పాత్రుడైన దాసుడు మరియు ప్రవక్త అయిన హజ్రత్ మౌలానా ముహమ్మద్ సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారు జన్మించారు.

* (అబ్రహ ఏనుగు ఎక్కి వచ్చాడు. అరబీలో ఏనుగును "అల్-ఫీల్" అని మరియు సంవత్సరాన్ని "ఆమ్" అని అంటారు. అందుకునే ఈ సంవత్సరమును "ఆముల్ ఫీల్" అని అంటారు అంటే ఏనుగు సంవత్సరము)

<u>మానవత్వం-విప్లవాత్మక మార్పులు</u>

ప్రపంచంలోని అంధకారం తొలిగి వెలుగు కిరణాలు ప్రసరించసాగాయి.

- ఇరాన్లోని 'కిస్రా' కోట (కిస్రా ఇరాన్ యొక్క చక్రవర్తిని అంటారు. ప్రవక్తగారు పుట్టిన రోజు కిస్రా యొక్క కోటలో భూకంపం వచ్చింది.) పిట్టగోడకి వున్న 14 గోపురాలు పడిపోయినాయి.
- ఇరాన్‌లో వెయ్యి సంవత్సరాలుగా వెలుగుతున్నటువంటి ఒక పెద్ద కంధకం ఆరిపోయింది.

(ఇరాన్ లోని వారు అగ్నిని పూజించేవారు. ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారు జన్మించిన రోజు ఆ కందకం పూర్తిగా ఆరిపోయింది.)

- ఇరాన్‌లోని ఒక పెద్ద నది 'సావాహ్' ఎండిపోయింది.
- రాతి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేసే గుళ్ళు గోపురాలు నేలమట్టమయ్యాయి.
- సూర్యచంద్రులను పూజించేవారి గుండెలు పగిలి పోయాయి.

మంచి రోజుల కోసం, మానవత్వ ప్రక్షాళణ కోసం చేసిన నిరీక్షణ (*) ఫలించింది. గతి తప్పిన మానవ జాతిని సన్మార్గంలో నడిపించటానికి అల్లాహ్ మనందరి ప్రియమైన అఖరి ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్‌ను ఈ భూలోకంలోకి పంపించాడు.

* యూదులు మరియు క్రీస్తు మతస్థుల పెద్దలు, అల్లాహ్ పంపిన పుస్తకాల జ్ఞానంతో అఖరి ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారి పుట్టుక నుండి మరణం వరకు అన్ని విషయాలు తెలుసుకుని ఉన్నారు. ఆ సమయంలో జరిగిన వింత వింత

విషయాలను గమనించి ఆఖరి ప్రవక్త సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ జన్మించారని ఊహించారు. "వారు ఎదురు చూస్తున్న ప్రవక్తగారు జన్మించారు" అని ఈ సందర్భంగా చెప్పబడింది.

<u>దైవ పరిరక్షణ</u>

ఆఖరి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారు జన్మించిన సంవత్సరం, 'అబ్రహా' అనే యెమన్ దేశపు రాజు, చక్రవర్తి 'హబ్‌ష' కోసం ఒక పెద్ద భవనం కట్టించాడు.

అరబ్ ప్రజలు ఏ విధంగా అయితే మక్కా నగరంలోని 'కాబతుల్లాహ్'ను దర్శించుకుంటారో అలాగే తను నిర్మింప చేసిన మందిరాన్ని కూడా దర్శించుకోవాలన్న అత్యాశతో ఒక మందిరాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దాడు.

ఈ విషయం తెలిసిన 'కనాన' అనే జాతికి చెందిన ఒక యువకుడు దొంగతనంగా ఆ మందిరంలోనికి ప్రవేశించి మల విసర్జన చేశాడు. ఈ విషయం తెలిసిన 'అబ్రహా', కాబతుల్లాహ్‌ను కూల్చి వేస్తానని శపథం చేసాడు.

అన్నట్లుగానే ఒక పెద్ద సైన్యాన్ని కూడగట్టి మక్కా మహా నగరం వైపు సమర శంఖం పూరించాడు. దారిలో తనకు అడ్డువచ్చిన వారిని ఓడిస్తూ మక్కా నగర సరిహద్దులకి చేరాడు.

ఆనాటి మక్కా నగర నాయకుడైన అబ్దుల్ ముత్తలిబ్ గారి దగ్గర ఈ విషయం ప్రస్తావించగా, "మక్కా నగరం మరియు కాబతుల్లాహ్ అల్లాహ్ నిర్మితం. వాటిని అల్లాహ్ పరిరక్షిస్తాడు. మన పని ప్రార్థనలు చేయటమే" అని స్పందించారు.

ఏ రోజైతే అబ్రహా దాడి చేయ తలచాడో, తాను ఎక్కిన ఏనుగు దారిలో అడ్డంగా కూర్చొని ముందుకి నడవటానికి మొండికేయసాగింది. అప్పుడు, ఒక చిన్న చిన్న పిచ్చుకల సైన్యం వచ్చి తమ నోటిలోని గులక రాళ్ళను కురిపించసాగాయి. ఈ గులక రాళ్ళ వర్షాన్ని తట్టుకోలేక అంత పెద్ద ఏనుగుల సైన్యం కూడా సర్వ నాశనం అయిపోయింది.

<u>నామకరణం</u>

ఆఖరి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహుఅలైహివస్సల్లమ్ గారి తల్లి హజ్రత్ ఆమినా రజియల్లాహుఅన్హా గారు దైవ సంకల్పంగా 'అహ్మద్' అని పేరు పెట్టారు.

ప్రవక్త గారు సల్లల్లాహుఅలైహివసల్లమ్ పుట్టిన విషయం తెలియగానే తాతగారైన అబ్దుల్ ముత్తలిబ్ గారు చాలా సంతోషంగా ఇంటికి వచ్చి పసి పిల్లవాడైన ప్రవక్తగారిని తీసుకుని ఆయనతో సహా కాబతుల్లాహ్ లోనికి వెళ్ళి దేవునికి కృతజ్ఞతలు తెలిపారు. పుట్టిన ఏడవ రోజున అకీకా (బారసాల) జరిపించి 'ముహమ్మద్' అని పేరు పెట్టారు.

బంధువులు, మిత్రులు ఆ పేరు కొత్తగా అనిపించి దాని గురించి అడుగగా, "ఈ పేరు ఎంత విశిష్టంగా ఉన్నదో, ఇతడు చెప్పేవి చేసేవి కూడా అంతే విశిష్టంగా ఉంటాయి" అని అన్నారు.

LOOKING FOR AN ENGLISH MEDIUM SCHOOL
IN
ISLAMIC ATMOSPHERE

ASHRAF MODEL SCHOOL

(Recognised by Govt. of A.P)

an initiative by mohd abdul qavi

Goverment prescribed Syllabus along with

Al-QURAAN AND AHADEES

Under the aegis of
Idara Ashraful Uloom Trust, Hyderabad

(HOSTEL FACILITY AVAILABLE)

Contact: The Principal, AMS, Khaja Bagh Colony, Near Padmavathi Girls Junior College, Saidabad, Hyd-59. Phone:040-64561251

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి

నక్షత్రాలు

హజ్రత్ మౌలానా ముహమ్మద్ యూసుఫ్ కాంధల్వి

యూదు మతానికి చెందిన పెద్ద పండితుడు
హజ్రత్ జైద్ బిన సుఅతా రజియల్లాహు అన్హు గారి
ఇస్లాం స్వీకరించే సంఘటన

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సలామ్ రజియల్లాహు అన్హు గారి నివేదిక ప్రకారము... ఎప్పుడైతే అల్లాహ్, హజ్రత్ జైద్ బిన్ సుఅతా రజియల్లాహు అన్హు గారిని సరియైన దారికి మళ్ళించాలని అనుకున్నారో, అప్పుడు హజ్రత్ జైద్ బిన సుఅతా రజియల్లాహు అన్హు గారు తన మనసులో ఇలా అనుకున్నారు. 'ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ముఖారవిందం చూడగానే నాకు వారిలో అన్ని లక్షణాలు కనిపించాయి. కానీ రెండు లక్షణాలను నేను ఇప్పటి వరకు వారిలో చూడలేకపోయాను. ఒకటి, ప్రవక్తల యొక్క నిగ్రహించే గుణం వారి కోపాని కంటే ఎక్కువగా ఉంటుంది. (అంటే, కోపాన్ని తొందరగా ప్రదర్శించరు) రెండవది వారితో ఎంత మూర్ఖంగా ప్రవర్తిస్తే అంత నిగ్రహం ప్రదర్శిస్తారు'.

ఇలా ఉండగా ఒక రోజు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తమ గది నుండి బయటకు వచ్చారు. వారితో పాటు హజ్రత్ అలీ బిన్ అబీ తాలిబ్ రజియల్లాహు అన్హు గారు కూడా ఉన్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వద్దకు ఒక వ్యక్తి ఒంటె మీద కూర్చుని వచ్చాడు. ఆ వ్యక్తి చూడడానికి పల్లెటూరివాడిలా ఉన్నాడు. అతడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని ఉద్దేశించి ఇలా అన్నాడు, 'ఓ. అల్లాహ్ యొక్క ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్! ఇస్లాం స్వీకరిస్తే ఆస్తి ఐశ్వర్యాలు పెరుగుతాయని చెబితే ఫలానా బస్తీలోని నా తోటి వారు ఇస్లాం స్వీకరించి ఉన్నారు. కానీ, ఇప్పుడు అక్కడ కరువు వచ్చింది మరియు వర్షాలుకూడా లేవు. ఓ. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్! నాకు భయంగా ఉంది. సిరి సంపదలు పెరుగుతాయన్న ఆశతో ఇస్లాం స్వీక

-రించిన వారు ఇప్పుడు కరువు కాటకాల వల్ల ఇస్లాం నుండి మరలి పోతారేమోనని భ-యంగా ఉంది.మీకు మంచిది అని అనిపిస్తే వారి కొరకు ఏదైనా ఇచ్చి పంపించండి'

అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తమ ప్రక్కన ఉన్న వ్యక్తి వైపు చూశారు. నాకు గుర్తు ఉన్నంత వరకు ఆ వ్యక్తి హజ్రత్ అలీ బిన్ అబీ తాలిబ్ రజియ-ల్లాహు అన్హు గారే. అతడు ఇలా అన్నాడు, ' ప్రవక్తా (సల్లల్లాహు అలైహి వసల్లమ్)! ఈ ధనంలో ఏమి మిగిలి లేదు'.

హజ్రత్ జైద్ బిన సుఅతా రజియల్లాహు అన్హు గారు ఇలా చెప్పసాగారు. 'నేను ప్రవక్త సల్లలాహు అలైహి వసల్లమ్ గారి దగ్గ-రకు వెళ్ళి 'ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్)!మీకు ఇష్టమైతే నేను ఇప్పుడే డబ్బులు ఇస్తాను. ఆ డబ్బుకి బదులుగా ఫలానా తెగలోని వారి తోటలోని ఖర్జూరపు పండ్లు ఫలానా సమయంలోపు ఇవ్వాలి' అని అన్నాను. దానికి వారు సరేఅన్నారు. కానీ ఫలానా తోట నుండే కావాలి అని ఒప్ప-ందం చెయకు అని అన్నారు. దానికి నేను సరే అన్నాను. ఇలా ప్రవక్త సల్లల్లాహు అ-లైహివసల్లమ్ గారు నాతో ఒప్పందం కుదుర్చుకున్నారు. నేను నా నడుము దగ్గర ఉన్న సంచి తీసి ఖర్జూరపు పండ్ల బదులుగా 80 మిస్కాల బంగారము ఇచ్చేశాను. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఆ మొత్తం బంగారాన్ని వచ్చిన అతనికి ఇచ్చే-సి ఈ విధంగా అన్నారు, 'దీనిని వారి సహాయం కొరకు తీసుకువెళ్ళు. ఇంకా వారి మధ్య సమానంగా పంచు'.

హజ్రత్ జైద్ బిన్ సుఅతా రజియల్లాహు అన్హు గారు ఇలా చెప్పసాగారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు చెప్పిన గడువుకి రెండు, మూడు రోజులు ఇంకా మి-గిలి ఉన్నాయి. ఆ రోజు వారు బయటికి వస్తున్నారు. వారితో పాటు హజ్రత్ అబూ బకర్, హజ్రత్ ఉమర్, హజ్రత్ ఉస్మాన్ ఇంకా కొంత మంది సహాబీ రజియల్లాహు అన్హుమ్ ఉన్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఒకానొక వ్యక్తి యొక్క అంతిమ ప్రార్థనలు చేసి ఉన్నారు మరియు గోడకి అనుకుని కూర్చోబోయారు. నేను ప్రవక్త సల్ల-ల్లాహు అలైహి వసల్లమ్ గారి ముందుకి వెళ్ళి వారి గుండెల పై ఉన్నబట్టను పట్టుకుని, కోపాన్ని ప్రదర్శిస్తూ ఇలా అన్నాను, 'ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్)! మీ-రు, నాకు ఇవ్వవలసిన హక్కు (బాకీ) ఎందుకు తిరిగి ఇవ్వట్లేదు. అల్లాహ్ మీద ఒట్టు వేసి చెబుతున్నా! అబ్దుల్ ముత్తలిబ్ యొక్క సంతానం మొత్తం ఇదిగో అదిగో అని తిప్ప-డమే నేరచుకున్నారు. ఇప్పుడు కూడా దగ్గరగా ఆదే విషయాన్ని చూస్తున్నాను'.

ఇలా ఉండగా నేను హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు గారి పై నా చూపు పడింది. వారు కోపంతో ఊగిపోతున్నారు మరియు వారి కళ్ళు ఆకాశం లాగా గుండ్రంగా తిరుగుతున్నాయి. హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు గారు నా వైపు కోపంగా చూస్తూ ఇలా అన్నారు, 'ఓ అల్లాహ్ యొక్క శత్రువా! నువ్వు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని అన్ని మాటలు అంటావా మరియు వారితో ఇలా ప్రవర్తిస్తావా. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి సన్నిధిలో ప్రదర్శించవలసిన గౌరవ మర్యాదలు అడ్డు రాక పోతే ఇప్పటికి నా కత్తి నీ మెడకాయను తెగనరికి ఉండేది'. ఇది ఇలా ఉండగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మాత్రం చాలా ప్రశాంతంగా నన్ను చూస్తూ కనిపించారు.

అప్పుడు ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారు ఇలా అన్నారు, 'ఓ ఉమర్! నాకు మరియు అతడి మధ్య ఒక ఒప్పందం కుదిరి ఉంది. నువ్వు కోపగించుకోకుండా ఉండాల్సింది. నన్ను తొందరగా బాకీ తీర్చేమని మరియు ఆతనికి ఇంత కంటే కొంచెం మంచిగా అడిగి ఉంటే బాగుండేది అని చెప్పి ఉండాల్సింది. ఓ ఉమర్! ఇతడిని తీసుకు వెళ్ళు. ఇతడికి నేను ఇవ్వవలసిన హక్కును ఇచ్చేయి. దానితో పాటుగా నువ్వు అతడిని కోపగించుకున్నదానికి బదులుగా 20 సేర్ల ఖర్జూరాలు ఎక్కువగా ఇవ్వు'.

హజ్రత్ జైద్ బిన్ సుఅనా రజియల్లాహు అన్హు గారు ఇలా చెప్పసాగారు. హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు గారు నన్ను తీసుకువెళ్ళి నాకు రావలసిన బాకీతో పాటుగా 20 సేర్ల ఖర్జూరములు ఎక్కువగా కూడా ఇచ్చారు.

నేను, 'ఈ ఖర్జూరములు ఎక్కువగా ఎందుకు ఇస్తున్నావు?' అని అడిగాను. దానికి సమాధానంగా, 'నేను నిన్ను కోప్పడినదానికి బదులుగా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు నీకు ఖర్జూరములు ఎక్కువ చేసి ఇమ్మన్నారు.' అని చెప్పారు.

అప్పుడు నేను, 'ఓ ఉమర్! నేను ఎవరినో నీకు తెలుసా?' అని అడిగాను.

'తెలియదు', అని జవాబిచ్చారు.

అప్పుడు, 'నేను జైద్ బిన్ సుఅనా ను' అని చెప్పాను.

దానికి హజ్రత్ ఉమర్ గారు, 'యూదుల పండితుడివా!' అని అన్నారు.

అప్పుడు నేను, 'అవును. అతడిని నేనే' అని చెప్పాను.

దానికి హజ్రత్ ఉమర్ గారు, '(ఇంత పెద్ద పండితుడివి అయి వుండి) అల్లాహ యొక్క ప్రవక్తతో అలా ఎందుకు ప్రవర్తించావు మరియు అన్నేసి మాటలు ఎలా అనగలిగావు?' అని అడిగారు.

దానికి నేను సమాధానమిస్తూ 'ఓ ఉమర్! ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ముఖారవిందం పైన నా చూపు పడగానే, ఆఖరి ప్రవక్తకి ఉండవలసిన అన్ని గుర్తులు మరియు లక్షణాలు వారిలో కనిపించాయి, రెండు లక్షణాలు తప్ప. నేను ఆ రెండు గుర్తులను ఇప్పటి వరకు వారిలో చూడలేదు. ఒకటి వారి నిగ్రహించే గుణం వారి కోపానికంటే ఎక్కువగా ఉంటుంది మరియు రెండవది వారితో ఎంత మూర్ఖంగా ప్రవర్తిస్తే అంతే నిగ్రహం ప్ర-దర్శిస్తారు. ఇప్పుడు నేను ఆ రెండు గుర్తులను చూసేసాను.

ఓ ఉమర్! నిన్ను సాక్షిగా ఉంచుతూ, నేను, అల్లాహ్ ఒక్కడే పూజలందుకోవడానికి అర్హుడు అని మరియు ఇస్లాం అల్లాహ్ నుండి పంపబడ్డ మతమని మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ప్రవక్త అని మనసా వాచా విశ్వసిస్తున్నాను. అంతే కాక నేను మదీనాలో అతి పెద్ద ధనవంతుడను. నేను నా యావదాస్తిలో సగ భాగాన్ని ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ గారి ఉమ్మత్ కోసం ఇస్తున్నానన్న దానికి నిన్ను సాక్షిగా ఉంచుతున్నాను' అని చెప్పాను.

దానికి హజ్రత్ ఉమర్ గారు, 'మొత్తం ఉమ్మత్ కోసం అనే బదులు ఉమ్మత్ లోని కొద్ది మంది కోసమని అను. ఎందుకంటే ఉమ్మత్‌లోని అందరికోసం ఇచ్చే శక్తి లేదు .!' అని అన్నారు.

అప్పుడు నేను, 'అలాగే. ఉమ్మత్ లోని కొంత మందికే' అని అన్నాను.

అక్కడ నుండి హజ్రత్ ఉమర్ మరియు హజ్రత్ జైద్, ప్రవక్త గారి సన్నిధికి వచ్చారు. వచ్చిన వెంటనే హజ్రత్ జైద్ గారు ఇలా అన్నారు,

అష్హదు అల్లాహ్ ఇలాహ ఇల్లల్లాహు వ అష్హదు అన్న

ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహూ

ఇలా ప్రవక్త గారి పైన విశ్వాసం ఉంచారు మరియు వారిని బలపరిచారు మరియు ప్రవక్త గారి చేతుల మీదుగా ప్రమాణం చేసారు మరియు ప్రవక్త గారితో పాటు ఎన్నో యుద్ధాలలో పాల్గొన్నారు మరియు తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తూ కాదు కాదు ముందుకి వెళ్తూ కాలం చాలించారు.

ఏ అల్లాహ్! హజ్రత్ జైద్ బిన్ సుఅతా రజియల్లాహు అన్హు గారి పై నీ కరుణా కటాక్షాలు ఉంచుగాక. (ఆమీన్)

Printed, Published and Owned by Mohd Abdul Qavi, 17-1-391/M/13, Khaja Bagh, Saidabad Colony, Hyderabad - 59
Published from Idara Ashraful Uloom Trust, 17-1-391/M/13, Khaja Bagh, Saidabad, Hyderabad - 59
Printed at Printline Printers, 3-6-753/1, Himayath Nagar, Hyderabad - 29
Editor: Mohammed Omar Farooq